మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



## బీఆర్ఎస్ హయాంలో సముచిత స్థానం

- పండుగ సాయన్న పేదల దేవుడు
- మాజీ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పండుగ సాయన్నకు సముచిత గౌరవం లభించిందని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గ్రీన్ బెల్ట్‌లో పండుగ సాయన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన వ్యక్తి పండుగ సాయన్న అని కొనియాడారు. 2014 ఎన్నికల ప్రచారంలో భాగంగా వీరన్నపేట కు వచ్చినప్పుడు సాయన్న సమాధిని తొలిసారి సందర్శించి నివాళులర్పించామని గుర్తు చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ఆయన సమాధిని అభివృద్ధి చేశామన్నారు. సాయన్న వారసులను గుర్తించి డబుల్‌బెడ్రూం ఇండ్లను కేటాయించామన్నారు. భవిష్యత్ తరాలకు పండుగ సాయన్న చరిత్ర తెలియాలని తమ హయాంలో జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహం ఏర్పాటుచేశామని వివరించారు. భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి పేదలను ఆదుకున్న దేవుడు పండుగ సాయన్న అని చెప్పారు కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, పార్టీ సీనియర్ నాయకులు బెక్కం జనార్ధన్, బీ ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, సీనియర్ నాయకులు అనంత రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుధాకర్, అహ్మదుద్దిన్ పాల్గొన్నారు.



పండుగ సాయన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీహరి

## అభివృద్ధికి అండగా నిలవాలి

- రాష్ట్ర క్రీడ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి
- కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు
- కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి

**మక్తల్ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** గత రెండేండ్లలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు అండగా నిలవాలని రాష్ట్ర క్రీడ, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కోరారు. మక్తల్ మండలం గొల్లపల్లి గ్రామం నుంచి బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలతో మక్తల్ నియోజకవర్గాన్ని మంత్రి శ్రీహరి అభివృద్ధి చేస్తున్నారని, ఈ అభివృద్ధిలో తాము పాలుపంచుకోవడానికి వాకిటి శ్రీహరికి అండగా నిలబడడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. మక్తల్ క్యాంపు కార్యాలయంలో వారికి మంత్రి వాకిటి శ్రీహరి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ మండల నాయకుడు సూర్య కుమార్ ఆధ్వర్యంలో చేరికలు పెద్ద ఎత్తున జరిగాయి.

## ఇక వ్యాపారస్తులకు బెదిరింపులు ఉండవు




- కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి
- జనరల్ స్థానాల్లో 42శాతం ఎస్సీ,ఎస్టీ బీసీలకు అవకాశం
- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి
- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

2

## గెలుపులోనూ 'ఆమె' కీలకం

- సగానికి పైగా వారే..
- పంచాయతీ ఎన్నికల్లో ప్రభావితం చేయనున్న మహిళలు
- ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు
- 50శాతం పైగా ఓటు బ్యాంకు
- ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థుల ప్రయత్నాలు

**మహబూబ్‌గర్ బ్యూరో, డిసెంబర్ 7 ప్రభాత వార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళ ఓటు బ్యాంకు కీలకంగా మారనున్నది. అభ్యర్థుల గెలుపులో వీరు ప్రధాన పాత్ర పోషించనున్నారు. ఎన్నికల పోటీల్లో మహిళలే ఉండడం కాదు గెలుపులోనూ మహిళలే కీలకంగా వ్యవహరించనున్నారు. ఎందుకు సగానికి పైగా వారికి ఉన్న ఓటు బ్యాంకు నిదర్శనంగా చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో మహిళ ఓట్లే సగానికంటే ఎక్కువగా ఉన్నాయి. దీంతో మహిళా ఓట్లను ఎలా రాబట్టాలని ఆలోచనలో వివిధ పార్టీల వర్గాలు అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో మహిళల ఓట్లను ప్రసన్నం చేసుకోవడంలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. మహిళా సంఘాలను కూడా సంప్రదించడం,



అభ్యర్థులు తమ ఇండ్లలోని మహిళలతో ప్రచారం చేయిస్తూ వారి ఓట్లను రాబట్టుకునే ప్రయత్నాలు మొదలుపెట్టారు.

**జిల్లాల వారీగా ఓటర్ల వివరాలు**

| జిల్లా | మహిళలు | పురుషులు |
|---|---|---|
| మహబూబ్‌గర్ | 2,48,222 | 2,51,349 |
| నాగర్ కర్నూల్ | 3,23,016 | 3,24,315 |
| వనపర్తి | 1,90,068 | 1,92,223 |
| గద్వాల | 1,93,627 | 1,99,781 |
| నారాయణపేట | 1,94,124 | 2,02,410 |
| మొత్తం | 11,49,057 | 11,70,078 |

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లలోను 50 శాతానికి పైగా మహిళ అభ్యర్థులే బరిలో ఉన్నారు.

11.70లక్షల మహిళా ఓట్లు..

ఇటీవల ప్రకటించిన ఓటరు జాబితా లెక్కల ప్రకారం ఉమ్మడి పాలమూరులో 23,19,135 మంది ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు 11,49,057మంది ఉండగా పురుష ఓటర్లు 11,70,078మంది ఉన్నారు. పురుష ఓటర్ల కంటే 21వేల మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. దీంతో గెలుపోటములను నిర్ణయించడంలో మహిళా ఓటర్లు కీలకంగా మారునున్నారు. ఇందులో భాగంగా మహిళాసంఘాల సభ్యులతో సమావేశాలు నిర్వహిస్తూ వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. అదేవిధంగా సర్పంచ్, వార్డు మెంబర్లుగా బరిలో ఉన్న అభ్యర్థులు తమ కుటుంబ సభ్యులతో పాటు ప్రచారంలో పాల్గొంటున్నారు.



## ఫారం 14 ద్వారా ఓటు వేయొచ్చు

**ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులకు సూచన**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేంద్ర బోయి**



కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్7,ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లాలో గ్రామపంచాయతీలో ఓటరుగా ఉండి, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న, ప్రభుత్వ ఉద్యోగస్తులు, పోస్ట్ ద్వారా బ్యాలెట్ పొందు అవకాశము లేనివారు లేదా పోస్టల్ బ్యాలెట్ వసతి వాడుకోలేని వారు,తమ ఫారం 14 తీసుకొని నేరుగా తమ ఓటు హక్కు ఉన్న మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలోని గల పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రము వద్ద తమ ఓటు వేయవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. ఈ సదుపాయము, మన జిల్లాలో డిసెంబర్ 8వ తేదీన ఫేస్ 1లో ఎన్నికలు జరుగు మండలాలు అయిన, గండీడు మహమ్మదాబాద్ నవాబుపేట రాజాపూర్ మహబూబ్నగర్ లలో ఉదయము 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత ఎంపీడీవో కార్యాలయములో ఉంటుందన్నారు. ఇతర జిల్లాలో ఎలక్షన్ విధులు నిర్వహిస్తూ మహబూబ్నగర్ జిల్లాలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగస్తులందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు. మహబూబ్నగర్ జిల్లాలో, ఇతర మండలాల్లో ఎలక్షన్ విధులు నిర్వహిస్తూ, తమ సొంత మండలంలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగస్తులు అందరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు.




ప్రచారంలో అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి**

**ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**పెద్దమందడి, డిసెంబర్7,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ అభ్యర్థులు ఎన్నికల్లో గెలవాలని వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. పెద్దమందడి మండలంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సుడిగాలి పర్యటన చేశారు.మొదట ప్రచారం జగత్‌పల్లి గ్రామం మీదుగా సాగింది. జగత్‌పల్లి, సర్పంచ్ అభ్యర్థి గట్టు యాదవ్, మణిగిల్ల, సర్పంచ్ అభ్యర్థి శివ యాదవ్ ,పెద్దమందడి, సర్పంచ్ అభ్యర్థి గంగమ్మ రవి, మోజెర్ల, మద్దిగట్ల, అల్వాల సర్పంచ్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి, వెంటూరు సర్పంచ్ అభ్యర్థి వడ్డే శేఖర్, అమ్మపల్లి సర్పంచ్ అభ్యర్థి గౌనిమాధవి వెంకటేశ్వర రెడ్డి ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందన్నారు. ఎమ్మెల్యే కాంగ్రెస్ గనుక అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచులను గెలిపించి గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని మేఘా రెడ్డి అన్నారు. నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు భారీ మెజార్టీతో ఓటు వేయాలని వారు గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకి – మిగతా3లో..



జూరాల కుడికాలువ పై కుంగిన బ్రిడ్జి. రేలింగ్

## బ్రిడ్జి కుంగింది.. ప్రయాణం ఆగింది

- కుంగిన మునగాల జూరాల కుడి కాలువ బ్రిడ్జి
- రాతి పిల్లర్ కుంగిపోవడంతో ఘటన
- ఎవరూ లేకపోవడంతో తప్పిన ప్రమాదం
- నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల వేడుకోలు

**ఇటిక్యాల డిసెంబర్ 7, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మునగాల గ్రామ సమీపంలో ఉన్న జూరాల కుడి కాలువ పై కాలువ నిర్మాణ సమ యంలో చేపట్టిన బ్రిడ్జి కిందిభాగంలో ఉన్న రాతి పిల్లర్ కుంగిపోవడంతో బ్రిడ్జి రైలింగ్. మరియు సిసి బెడ్డు కూడా కుంగిపోయింది. ఈ ఘటన గత గురువారం రాత్రి చోటు చేసుకోవడంతో రాత్రి సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమా దం తప్పింది. అయితే నవంబర్ నెలలో గద్వాల నుండి ఆర్టీసీ బస్సు మునగాల గ్రామంలోని మ సీదు వద్ద విద్యార్థులను ప్రయాణికులను దించి ఇటిక్యాల వైపు వెళ్లాలంటే ఇంటికాడ వెళ్లాలంటే ఈ బ్రిడ్జి పైనే ప్రయాణించింది. బ్రిడ్జి కుంగిపో యే ప్రమాదం ఉండడంతో ఆర్టీసీ –మిగతా3లో..




మాట్లాడుతున్న నారాయణపేట డీఈవో గోవిందరాజు

## టెట్ కోచింగ్‌కు అనూహ్య స్పందన

- ఉమ్మడి జిల్లా నుంచి 70మందికిపైగా హాజరు
- ఉపాధ్యాయులకు సైకాలజీ అవసరం : పేట డీఈవో

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్7, ప్రభాతవార్త:** మహబూబ్నగర్ ప్రభుత్వ బీ.ఈ.డీ కళాశాలలో విద్యాశాఖ, బీఈడీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ కు అనూహ్య స్పందన లభించింది. ఈమేరకు ఆదివారం గోవిందురాజు జ్యోతి కళాశాల ప్రిన్సిపాల్, నారాయణపేట జిల్లా విద్యాధికారి డాక్టర్ గోవిందరాజు జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణను ప్రారంభించారు. అధ్యాపకుడు జనార్దన్ రెడ్డి ఉదయం9.30 నుండి మధ్యాహ్నం 1.30వరకు తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణకు ఉమ్మడి జిల్లా నుండి 70కి పైగా ప్రభుత్వ ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, కళాశాల పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా గోవిందరాజు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో అందరూ విధిగా టెట్ క్వాలిఫై కావాలని ఎవరూ ఇబ్బంది పడవద్దని కళాశాలలో సైకాలజీ బోధనలో సుదీర్ఘ అనుభవం ఉన్న జనార్దన్ రెడ్డి ఉచితంగా చెప్పడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. పర్యవేక్షకులు కూడా అన్ని ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఏఎంవో శ్రీనివాస్ మాట్లాడుతూ టెట్‌తో పాటు ఇప్పుడు రాబోయే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ నింపడానికి ప్రతి ఉపాధ్యాయుడికి సైకాలజీ తెలిసి ఉండడం చాలా అవసరమని తెలిపారు. బీఈడీ కళాశాల పర్యవేక్షణ అధికారి రామకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలతో నట్టేట ముంచారు..

- ప్రజా పాలన కాదు..ప్రజలను అవమానించే పాలన
- రెండేండ్లలో పంచాయితీలకు పైసా ఇవ్వలేదు
- హామీల అమలు ఎక్కడ..?
- బీసీలను మోసం చేస్తూ విజయోత్సవాలా..?
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ

**మహబూబ్‌గర్ బ్యూరో, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారంటీలతో ప్రజలను నట్టేట ముంచిందని, ఇది ప్రజా పాలన కాదని, ప్రజలను అవమానించే పాలన అని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ వేదికగా ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన బీజేపీ మహాధర్నాలో ఎంపీ మాట్లాడారు. విజయోత్సవాలు చేసుకునే అర్హతలు లేకున్నా సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలను మభ్యపెట్టాలని జిల్లాలు తిరుగుతూ.. నయా వంచన చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి చూసి ఓటు వేయండి అంటున్నారు కదా.. ఆ అభివృద్ధికి నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం అని, అందుకే బీజేపీ అభిమానులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అధికార దుర్వినియోగం చేసి.. భయభ్రాంతులకు గురి చేసి మీరు సర్పంచులు గెలిపించుకోవచ్చు.. కానీ కేంద్రం నిధులతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలకు పైసా ఇచ్చారా రేవంత్ రెడ్డి.? అని ప్రశ్నించారు. ఉపాధి పనులు, సీసీ రోడ్లు, కిసాన్ సమ్మాన్, ముద్ర లోన్లు ఇలా అన్ని పథకాలు ఇస్తుంది కేంద్రమేనని పునరుద్ఘాటించారు. ఆరు గ్యారంటులతో అభయ హస్తం కాదు.. భస్మాసుర హస్తం ప్రజలపై పెట్టారని మండిపడ్డారు.

**ఒక్క హామీ అమలు కాలె..**

అలవి కానీ హామీలతో మహిళలను మోసం చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నారా..? రైతులకు రైతు బంధు 15వేలు ఇస్తాం అని.. 12వేలకు తగ్గించి.. అరకొర మంది రైతులకు




మహాధర్నాలో ప్లకార్డుతో ఎంపీ డీకే అరుణ, చిత్రంలో కిషన్‌రెడ్డి

ఇచ్చింది వాస్తవం కదా..వంద రోజుల్లో హామీల అని మోసం చేశారని చెప్పారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి 21శాతం కూడా ఇవ్వలేదని, టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ బీసీలకు న్యాయం చేసేది కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి కాదు.. రేవంత్ గౌడ్ అన్నారు. బీసీలను మోసం చేసిన మీకు విజయోత్సవాలు చేసుకునే అర్హత ఉందా.? అని ప్రశ్నించారు. బీసీలకు 20వేల కోట్లు ప్రతి ఏటా ఇస్తామని అన్నారు. రెండేళ్లలో 40వేల కోట్లు ఇవ్వాలి కదా మరీ ఎన్ని వేల కోట్లు ఖర్చు చేశారో చెప్పాలన్నారు. నిరుద్యోగ భృతి ఏ నిరుద్యోగికి అయిన ఇచ్చారా..? కాంగ్రెస్ పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోపిడి చేస్తే.. రియల్ ప్రాజెక్ట్ లతో లక్షల కోట్లు కాంగ్రెస్ దోచుకుంటున్నారని విమర్శించారు. గతంలో మీరు మాట్లాడిన మాటలు గుర్తు చేసుకోండని మాట్లాడితే కేంద్రం నిధులు ఇవ్వడం లేదనీ రేవంత్ రెడ్డి అంటున్నారు.తెలంగాణలో గ్రామాల అభివృద్ధి జరిగింది అంటే.. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగింది.మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ లో మహిళా పై అరెస్మెంట్ చేస్తున్నారని ఫిర్యాదు చేసిన ఇప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదు.గత సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు కాంగ్రెస్ కూడా ఇవ్వడం లేదు.శిశుపాలుడి తప్పులను శ్రీకృష్ణుడు లెక్కపెట్టినట్లు.. రేవంత్ రెడ్డి మోసాలను తెలంగాణ ప్రజలు లెక్కపెడుతున్నారు.తెలంగాణ లో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదికే వ్యతిరేకత ప్రారంభమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్ కోరిన వెంటనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అపాయింట్మెంట్ ఇచ్చి.. నిధులు ఇస్తున్నారు.కానీ ఇతర పార్టీల ఎమ్మెల్యేలకు రేవంత్ రెడ్డి నిధులు ఇవ్వడం లేదు. వికసిత్ భారత్ కావాలనే ఆకాంక్షతో మోదీ పని చేస్తున్నారు. కరప్షన్ లో రైసింగ్ తెలంగాణ, తప్ప అభివృద్ధి లో కాదని విమర్శించారు. తెలంగాణ రైసింగ్ అంటే.. ఎవరు నమ్మె పరిస్తితిలో లేరన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బీజేపీ మిమ్మల్ని వదిలి పెట్టేది లేదు.ప్రజలను వంచించిన కాంగ్రెస్ దిగిపోయేంత వరకు బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## యువతకు ఆదర్శంగా నిలుస్తున్న సూరజ్ సుతారి

**నారాయణ పేట, డిసెంబరు 8 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో ఉన్న శివాలయం ప్రాంగణంలో బోరు వేయించి సదుపాయం కల్పిస్తున్న బీజేపీ నాయకుడు సత్య రఘుపాల్ రెడ్డి తనయుడు సూరజ్ సుతారి యువతకు స్ఫూర్తిదాయకుడిగా నిలుస్తున్నారు. సేవాభావంతో ముందుకు వచ్చిన సూరజ్ చర్యను స్థానికులు ప్రశంసిస్తున్నారు. మత్తు పదార్థాలకు బానిసలవుతున్న నేటి యువత ఇలాంటి సేవా, భక్తి మార్గంలో నడుస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు. దేవాలయ ప్రాంతానికి త్రాగునీటి అవసరాన్ని గుర్తించి ముందడుగు వేసిన సూరజ్ సమాజ సేవలో తన బాధ్యతను చాటుకున్నాడని పేర్కొన్నారు. యువత సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో పాల్గొనాలని ఇదో మంచి సందేశంగా నిలిచిందని పెద్దలు తెలిపారు. శివాలయం వద్ద ఏర్పడిన నీటి సౌకర్యం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని గ్రామస్తులు చెప్పారు.



దేవాలయం వద్ద బోరు వేయిస్తున్న సూరజ్ సుతారి

## పోస్టల్ బ్యాలెట్ గోప్యత కాపాడబడకపోవడం అత్యంత విచారకరం

**తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ**

**నారాయణ పేట, డిసెంబరు 7 ప్రభాతవార్త :** నారాయణ పేట మండలం పరిధిలోని జాజాపూర్ గ్రామంలో రవికుమార్ అధ్యక్షతన నిర్వహించిన పేట మండల కార్యవర్గ నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ ఓట్ల లెక్కింపులో ఎన్నికల విధులకు వెళ్లిన ఉపాధ్యాయులు వేసిన పోస్టల్ బ్యాలెట్లను ప్రత్యేకంగా లెక్కించడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకరు లేదా ఇద్దరు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ వినియోగించే గ్రామాల్లో వారి ఓటు రహస్యంగా లేకపోతే విభేదాలు, ఒత్తిడులు కలగవచ్చని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకో వడంలో వెనుకడుగు వేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య ప్రక్రియకు అనుకూలం కాదని అభిప్రాయపడ్డారు. పోస్టల్ బ్యాలెట్ వ్యవస్థను మరింత గోప్యతతో నిర్వహించేలా అధికారులు అత్యవసరంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, కుర్మయ్య, విశ్వనాథరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిన్న నరసింహులు, నర్సప్ప, వెంకటేష్, కృష్ణారెడ్డి, రఘు, రామేశ్వర్, రాజేష్, శంకర్, కరుణాకర్, సంతోష తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తపస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు

## శ్రీ పడమటి అంజన్న దర్శించుకున్న ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్

**మక్తల్ టౌన్, డిసెంబరు 7 ప్రభాతవార్త :** మక్తల్‌లో వైభవంగా కొనసాగుతున్న ప్రముఖ పడమటి ఆంజనేయ స్వామి జాతరలో పాల్గొనేందుకు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఆదివారం ఉదయం తమ మిత్రబృందంతో కలిసి పడమటి ఆంజనేయస్వామి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ పరిసరాల్లో జరిగిన ప్రత్యేక పూజల్లో బాలాజీ గౌడ్, వింజమూరు జగదీష్, రవీంద్రనాథ్, చెన్నకేశవులు యాదవ్‌లు పాల్గొనగా, స్థానిక న్యాయవాది ఆడేం శ్రీనివాసులు వారికి తోడుగా ఉన్నారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు, ట్రస్ట్ సభ్యులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించడమే కాకుండా, రఘువీర్ యాదవ్ బృందానికి ఘనంగా సన్మానాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ మాట్లాడుతూ పడమటి హనుమప్పగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఆంజనేయస్వామిని ఈ జాతర సందర్భంగా దర్శించుకోవడం, ప్రత్యేక పూజల్లో పాల్గొనడం, సన్మానాలు అందుకోవడం మా పూర్వ జన్మ సుకృతం అని పవిత్ర అవకాశాన్ని కల్పించిన వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ రఘువీర్ యాదవ్, వారి మిత్రులు పాల్గొన్నారు.



పడమటి ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్

## అవకాశం ఇవ్వండి... మీలో ఒకడినై ఉంటా...

**- గ్రామ అభివృద్ధికి సహకరించండి**

**వంగూరు, డిసెంబర్ 07 ప్రభాతవార్త:** గ్రామాన్ని అభివృద్ధిపరిచే నాయకులను ఎన్నుకుంటే గ్రామ అభివృద్ధితో పాటు గ్రామంలోని ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెన్నంటి ఉండి పరిష్కరించేందుకు కృషి చేస్తానని వంగూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పురుగుల యాదయ్య ఓటర్లతో మమేకమై ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇన్నేళ్లు గడిచిన గ్రామ అభివృద్ధి కుంటుపడుతూనే ఉందని, ఈసారి అవకాశం కల్పించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పరిచి మీలో ఒకడినై ప్రతి నిమిషం మీకు అండగా ఉంటానని యాదయ్య హామీలు ఇస్తూ ఓటర్లతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పార్టీలు ముఖ్యం కాదని గ్రామాన్ని అభివృద్ధి పరిచే వ్యక్తులను గుర్తించి జరిగే ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి విజయకేతనానికి నాంది కావాలని ఆయన ఓటర్లతో ముచ్చటించారు. గత రెండు రోజులుగా మండల కేంద్రంలో తన ప్రచారాన్ని కొనసాగిస్తూ తన మద్దతు దారులతో ప్రతి ఇంటి గడపకు వెళ్లి తనకు మద్దతు తెలపాలని బొట్టుపెట్టి నన్ను ఆశీర్వదించండి మీకు అండగా ఉంటానని వేడుకుంటూ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.



ప్రచారాన్ని చేపడుతున్న వంగూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి పురుగుల యాదయ్య

## జోరుగా హుషారుగా..

**గ్రామ అభివృద్ధి ధ్యేయంగా... అండగా ఉంటా... ఆశీర్వదించండి...**

**వంగూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాదమోని రమేష్ గౌడ్**



ప్రచారాన్ని చేపడుతున్న వంగూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాదమోని రమేష్ గౌడ్

**వంగూరు, డిసెంబర్ 07 ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకొని అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అండగా ఉండి అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేసి మీలో ఒకనై అభివృద్ధికి బాటలు వేస్తానని వంగూ రు గ్రామ సర్పంచ్ అభ్యర్థి బాదమోని రమేష్ గౌడ్ ఓటర్లతో ముచ్చటిస్తున్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బలపరిచిన అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున వంగూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రమేష్ గౌడ్ ప్రచారాన్ని జోరుగా హుషారుగా రిమోట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కొనసా గిస్తున్నారు. వంగూరు మండల కొండా రెడ్డిపల్లి గ్రామ ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహకారం, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆశయ సాధనతో వంగూరు గ్రామాన్ని అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే గ్రామానికి గుర్తింపు తెచ్చే విధంగా పనిచేస్తానని ఓటర్లతో మమేకమై కొనసాగుతున్నారు. రాబోవు ఎన్నికలలో అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామంలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. తన అనుచర వర్గంతో కలిసి పార్టీ కట్టుబాటులే ధ్యేయంగా పెట్టుకొని అభివృద్ధి ముందుకు సాగుతున్నారు. గత రెండు రోజులుగా వంగూరు గ్రామంలో ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నారు.

# సర్పంచ్ ప్రజలకు పోలీసు వారి అధికారిక సూచనలు

**ఉప్పునుంతల, డిసెంబరు 7 ప్రభాతవార్త :** రాబోయే సర్పంచ్ ఎన్నికల నేపథంలో ఉప్పునుంతల పోలీస్ యంత్రాంగం ప్రజలు, అభ్యర్థులు, పార్టీల కార్యకర్తలు, గ్రామాల పెద్దలకు ఉప్పునుంతల ఎస్సై వెంకట్ రెడ్డి అధికారిగా సూచనలు ప్రకటించారు. ఎన్నికలు శాంతియుతంగా జరగాలని, ఎవరు గొడవలకు పాల్పడరాదని సూచించారు. ఈనెల 17 వరకు రాత్రివేళలో గుంపులు గుంపులుగా తిరగడం, మద్యం సేవించి గొడవలు చేయడం పూర్తిగా నిషేధమని, బెదిరింపులు, బలవంతపు చర్యలు ఎవరు చేయరాదని అలా చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు. సోషల్ మీడియాలో పుకార్లు, రెచ్చగొట్టే ప్రసంగాలు, పోస్టింగులు పెట్టకూడదని, తప్పుడు వార్తలు వీడియోలు పంచితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసులు చేసే పహారా మీ భద్రత కోసమని, ఎటువంటి సమస్య వచ్చినా సత్వరమే 100 కాల్ చేయాలని లేదా మెబైల్ నెంబర్ల 8712657738, 8712665496 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాలలో యువత శాంతియుతంగా, భద్రతా పరిరక్షణలో ముందుండాలని, ప్రలోభాలు, రెచ్చగొట్టే సందేశాలు చూసి ఆవేశానికి లోన్ కాకూడదని వివరించారు. ప్రధానంగా కూడళ్ల వద్ద గుంపులు గుంపులుగా నిలబడడం, గొడవలకు దిగడం నేరమని, కేసులు అవుతే భవిష్యత్తులో ఉద్యోగాలు, పాస్ పోర్ట్, విదేశీ అవకాశాలపై ప్రభావం పడుతుందని సూచించారు. బైండ్ ఓవర్ పడిన వారికి భవిష్యత్తులో చిన్న గొడవ జరిగినా పెద్ద కేసు గా మారే అవకాశం ఉంటుందని గమనించగలరని యువతకు సూచించారు. మహిళల




స్థానిక ఎన్నికల నియమావళి పై ప్రజలకు సూచనలు, సలహాలు అందిస్తున్న ఎస్సై వెంకట్ రెడ్డి

**భద్రతకు ప్రత్యేక సూచనలు....**

మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీసు పహారాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అసభ్య ప్రవర్తన, వేధింపులు బెదిరింపులు ఏవైనా జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని మహిళలకు సూచించారు. పోలింగ్ కేంద్రాలలో మహిళల కోసం ప్రత్యేక సహాయక బృందాలు ఉంటాయని ఎలాంటి సంతోషం లేకుండా సహాయం కోరాలని మహిళలకు సూచించారు. సర్పంచ్ అభ్యర్థులు, ప్రచార కార్యకర్తల కోసం ప్రత్యేక సూచనలు, ఎన్నికల ప్రచారం, సమావేశాలు ర్యాలీలు అనుమతులు ఇచ్చిన ప్రాంతంలోనే పరిమితులలో మాత్రమే ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. కులం, మతం, వర్గాల ఆధారంగా ప్రచారం చేయడం, దేశపూరిత వ్యాఖ్యలు చేయడం నిషేధమని ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు. అర్ధరాత్రి తర్వాత సౌండ్‌తో ప్రచారం చేయరాదని, సమావేశాలకు ముందుగా అనుమతులు తప్పనిసరి అని వివరించారు. ఓటర్లకు డబ్బు, మద్యం, బహుమతులు అందజేయడం పెద్ద నేరమని అభ్యర్థిత్వం రద్దు అయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రచార వాహనాలు, సౌండ్ బాక్స్‌లను అనుమతులకు అనుగుణంగా తనిఖీకి సిద్ధంగా ఉంచాలని పార్టీల నాయకులకు సూచించారు. ప్రత్యర్థులను రెచ్చగొట్టే చర్యలు పూర్తిగా నిషేధమని, ఇళ్లకు వెళ్లి ఓటర్లను బెదిరించడం, ఒత్తిడి చేయడం, మానసిక ఒత్తిడి పెట్టడం చట్టపరమైన నేరమని ఎస్సై హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల వద్ద గుంపులు, గుంపులుగా ఏర్పాటుచేసి ప్రశాంత వాతావరణ ని దెబ్బ తీయరాదని సూచించారు. ఓటర్లను తరలించడం, నియంత్రించడం వారి ఓటు స్వేచ్ఛపై ప్రభావం చూపడం నేరమని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే అభ్యర్థులపై విచారణ, కేసులు, అభ్యర్థిత్వ రద్దు వంటి చర్యలు జరుగుతాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం రెచ్చగొట్టే వీడియోలు పెడితే ఐటీ చట్టం కింద కఠినమైన చర్యలు ఉంటాయని ఎన్నికల కోసం శాంతిని కాపాడాలని, నిబంధనలు పాటించి తప్పు చేసిన వారిని భయపడకుండా నివారించేందుకు పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని ఎస్సై వెంకట్ రెడ్డి మండల ప్రజలకు తెలిపారు.

## స్థానికంగా ఉండే వారికే ఓటు

**ఉప్పునుంతల, డిసెంబరు 7 ప్రభాతవార్త :** అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేసే కావాలి, ప్రజా సమస్యల పట్ల అవగాహన అవసరం... సమర్థులైన వారికే ఓటర్ల మద్దతు... స్థానిక నాయకులను కోరుతున్న పల్లె ఓటర్లు... సర్పంచ్ అభ్యర్థులపై పల్లె ప్రజల స్పష్టత పంచాయతీ ఎన్నికల సమయంలో పల్లెల్లో ఓటర్లు స్థానిక అభ్యర్థులకే ప్రాధాన్యత ఇస్తున్నారు. దానిలో ఎలాంటి సందేహం లేదు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులని సర్పంచ్ గా ఎన్నుకోవాలని ఓటర్లు చర్చించుకుంటున్నారు. మూడో విడత నామినేషన్ల పర్వం ముగిసింది. దీంతో గ్రామాల్లో సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు ఆశావాహులు పోటీ పడుతున్నారు. బరిలే నిలిచే అభ్యర్థులంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు వేకువజామునే వెళ్లి నిమగ్నమై పోగా, ఓటర్లు సైతం ఎవరికి ఓటు వేయాలనే దిశగా ఆలోచిస్తున్నారు. సర్పంచ్ గా ఎవరితో తమ గ్రామానికి మేలు జరుగుతుందని చర్చించుకుంటున్నారు. దీంతో పల్లె పోరు మరింత ఆసక్తికరంగా మారిపోయింది. ప్రధాన పార్టీ మద్దతుతో నిలిచిన అభ్యర్థులతో పాటు స్వతంత్రులుగా నామినేషన్ వేస్తున్న వారి అంశాలను ఓటర్లు నిశితంగా పరిశీలిస్తున్నారు. గ్రామ సమస్యలపై పట్టుందా... సామాజిక సేవా భావం ఉందా.. పల్లెను అభివృద్ధి బాటలో నిర్వహించగలిగే సత్తా ఉందా.. సమస్యలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించగలిగే పరిజ్ఞానం కలిగి ఉన్నారా.. విద్యావంతులైన ఇలా పలు అంశాలను పరిశీలిస్తున్నారు. గెలుపొందాక పట్టణాలకు మకాం మార్చే ఆలోచన ఉందా.. సమస్యలను జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో చర్చించగలిగే పరిజ్ఞానం కలిగి ఉన్నారా. ముఖ్యంగా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవలో అందించే వ్యక్తికి ఓటు వేసి స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలిపించుకోవడం సరైన పద్ధతిని పల్లె ఓటర్లు చర్చించుకుంటున్నారు. దీంతో ప్రధాన రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించాయి. పార్టీల ఎన్నికలు కానప్పటికీ సర్పంచులు భవిష్యత్ రాజకీయాల్లో పార్టీ బలోపేతం పై కీలకం కానున్నారు. దీంతో ప్రధాన పార్టీలు బలమైన అభ్యర్థుల బరిలో నిలవాలని భావిస్తున్నాయి. అలాగే ప్రధాన పార్టీల మద్దతుతో పోటీ చేస్తే ఆర్థిక వెసులుబాటు కలగనుండడంతో పాటు విజయావకాశాలు ఎక్కువగా ఉండడంతో పోటీలో ఎవరిని నిలబెడితే బాగుంటుందని, గెలిచే అవకాశాలు ఎవరికి ఉన్నాయనే దిశగా ప్రధాన పార్టీలు ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నాయి. ఇందుకు గ్రామాలు సామాజిక వర్గాల వారిగా పార్టీ క్యాడర్‌తో సమావేశాలు నిర్వహిస్తూ అభ్యర్థుల బలాబలాలపై ఫీడ్ బ్యాక్ తీసుకొనే పనిలో పడ్డాయి.

## స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఎవరికోసం ?

**వీపనగండ్ల డిసెంబర్ 7, ప్రభాతవార్త ;** ఇంటర్ క్యాస్ట్ కులము సర్పంచ్ అభ్యర్థులుగా నామినేషన్ వేయడం వల్ల రిజర్వేషన్లు ఏ కులాల వారికి వర్తిస్తాయి అధికారము ఎవరి వైపు ఉంటుంది. అనే విశాల పైన ప్రజలు తీవ్రంగా చర్చించుకోవడం జరుగుతుంది వివిధ కులాలు వేరైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వ్యక్తుల అమ్మాయిలు ఓసి బిసి అభ్యర్థులను వివాహం చేసుకుంటే ఆ చేసుకునేటటువంటి ఆడపిల్లలు ఓసీలకు రిజర్వేషన్ అయిన గ్రామాలు ఏవైతే ఉన్నాయో వాటిలో సర్పంచ్ అభ్యర్థులుగా రంగంలోకి దిగడంతో వివిధ కులాలలో ఈ చర్చ ముమ్మరంగా మండలంలో సాగుతుంది. అయితే ఆయా గ్రామాలలో రిజర్వేషన్లు వీపనగండ్ల ఎస్సీ మహిళ కావడం జరిగింది. అయితే ఇక్కడ ఓసి కి చెందిన వ్యక్తి మహిళ వివాహం చేసుకోవడం జరిగింది. ఆ వ్యక్తి ఎస్సీ మహిళలను పోటీ చేయించి నాదే అధికారం కావాలనే ఆలోచన చేయడం జరుగుతుంది అని ఓటర్లు భావిస్తున్నారు అంతేకాక కాల్వ రాళ్ల గ్రామంలో కూడా బీసీ వ్యక్తి ఎస్సీ మహిళను వివాహం చేసుకోవడం జరిగింది. ఆ గ్రామంలో ఎస్సీ జర్నల్ స్థానం రిజర్వేషన్ కావడంతో అక్కడ ఆమెను పోటీలో నిలిపారు. ఈ విధంగా చూస్తే అనేక గ్రామాలలో స్థానికత ఎన్నికలలో తమ పెత్తనం చేజారిపోతుంది అనే అంశంతో రిజర్వేషన్లు ఏవైతే ఉన్నాయో వారికి అధికారం వాటి ద్వారా వస్తుంది అని కింది కులాలకు భావిస్తున్నారో దానిని ఆసరా చేసుకొని పై కులాల వారు ఈ రకంగా లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తూ గ్రామీణ ప్రాంతంలోని పెత్తనాన్ని వారి గుప్పిట్లోనే పెట్టుకోవడానికి ప్రయత్నం చేయడం అందరిని విస్మయానికి గురిచేస్తుంది. ఈ విషయము మనకు తెలిసింది ఎక్కువ శాతం బీసీలకు ఎస్సీలకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులుగా స్థానిక సంస్థలలో అవకాశాలు దక్కకపోగా వారు ఇబ్బందులు పడుతున్నారనే ఉద్దేశంతోటి ప్రభుత్వాలు ఎన్నో ఆర్డినెన్స్‌ను తీసుకు వచ్చి వారికి రిజర్వేషన్లు తో స్థానిక సంస్థల్లో అవకాశాలు పోటీ చేయడానికి పరిపాలన ఆ కులాలకు కూడా అందాలనే ఉద్దేశంతోటి తీసుకువచ్చినటువంటి పదవులను ఓసీలు కింది కులాల వారిని ప్రేమ పేరుతో పెళ్లిళ్లు చేసుకోవడం వారిని స్థానిక సంస్థల్లో పోటీ చేయించడం వల్ల మళ్లీ యధావిధిగా ఓసీలే పరిపాలన కొనసాగిస్తున్నారని ఇది ఎంతవరకు కరెక్టు అనే అంశాన్ని గ్రామస్థాయిలో ఉండే ఓటర్లు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు రిజర్వేషన్ల ద్వారా కింది కులస్తులకు వచ్చిన వాటిని కూడా ఓసిలే అనుభవించడానికి ప్రయత్నం చేస్తున్నారని వారి పెత్తనం దిగజారి పోకుండా చూసుకుంటున్నారని విమర్శలు గ్రామాలలో వ్యక్తమవుతున్నాయి.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

**-ఘనంగా భగవద్గీత పారాయణ మహోత్సవం.. -మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి**

**వెల్దండ, డిసెంబర్ 07 ప్రభాతవార్త:** గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి పేర్కొన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఆదివారం ముటుపూరి వెంక టేశ్వర్లు భాగ్యలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో భగవద్గీత పారాయణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముటుపూరి కమలమ్మ నారాయణ దంపతుల జ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమంలో భగవద్గీత పారాయణ సమితి హరిచంద్ర ఆధ్వర్యంలో భక్త బృం దం 18 పర్యాయాలు గీతా పారాయణం, హనుమాన్ చాలీసా పఠించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. భగవద్గీత పారాయణ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్, కృష్ణారెడ్డి, శశిపాల్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులకు గీతా పారాయణ భక్త బృందానికి శాలువాలు కప్పి, భగవద్గీత పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పూరి వజ్ర లింగం, ఉప్పు ఆంజనేయులు, రామాచారి, బాలయ్య, మట్ట కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



భగవద్గీత పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

## ఇక వ్యాపారస్తులకు బెదిరింపులు ఉండవు

- కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి
- జనరల్ స్థానాల్లో 42శాతం ఎస్సీ,ఎస్టీ బీసీలకు అవకాశం
- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి
- డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబర్7, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌లో ఎక్కడా కూడా వ్యాపారస్తులకు ఇబ్బందులు ఉండవని, బెదిరింపులు ఉండవని గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో 7వ గ్యారంటీ అమలువుతున్నదని స్పష్టం చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో, మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్లపాలనపై ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే అమలు చేయలేదన్నారు. జనరల్ సీట్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. పార్టీ పరంగా జనరల్ సీట్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాలను మాడల్ విలేజ్ గా తయారుచేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రానున్న మూడేళ్లలో ప్రజా సంక్షేమ కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. బూత్, గ్రామ, మండల, పట్టణస్థాయిల్లో పార్టీ కమిటీలను పూర్తిచేస్తామని అన్నారు. జిల్లా పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు పథకాలు వివరించి పార్టీ అభ్యర్థుల గెలుపులో కీలకపాత్ర పోషించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల్లో వేలంపాటలు జరుగుతున్నాయనేది కేవలం ఊహజనితమని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్, నాయకులు చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్, వసంత, లింగం నాయక్ , బెక్కరి మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, ఫయాజ్, అజ్మత్ అలీ, ఆవేజ్, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




మీడియాలో మాట్లాడుతున్న సంజీవ్ ముదిరాజ్

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**మహబూబ్‌నగర్, డిసెంబర్7, ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ముడాచైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనం ద్‌గౌడ్ అన్నారు. మండలంలోని కోటకదిర గ్రామం సమగ్ర అభివృద్ధి సాధించాలంటే కత్తెర గుర్తుకు మీ విలువైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు జగదీశ్వర్ రెడ్డిని గెలిపించి బలపరచాలని వారు కోరారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ఎమ్మెల్యే సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. అదే విధంగా మా ప్రాంతానికి చెందిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ నర్సింహారెడ్డి ఎల్లప్పుడూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా నేరుగా చెప్పుకోగల సౌకర్యం మీకు ఉంటుందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత కోసం ప్రత్యేక రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తుందని చెప్పారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు మనమందరం ఏకమవుదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సిరాజ్ ఖాద్రి పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు

**గద్వాల టౌన్ డిసెంబర్ 07, ప్రభాత వార్త:** 2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు 2025 దృష్ట్యా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి సహకరించాలని, కార్యాలయానికి వచ్చి అసౌకర్యానికి గురి కాకూడదని కోరారు.

## పెనిమిళ్ళ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా మెడసాని శ్రీలత

**ఉప్పునుంతల, డిసెంబరు7 ప్రభాతవార్త:** మండలంలోని పెనిమిళ్ళ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మేడసాని శ్రీలతను బరిలో నిలిపారు. కాంగ్రెస్ పార్టీ తరఫున నామి నేషన్లు అధికంగా వేయడం తో ఆదివారం తమిళనాడు ఏఐసీసీ పరిశీలకులు, టిపిసిసి ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తోపాటు మండల నాయకులు పెనిమిళ్ళ సర్పంచ్ అభ్యర్థిగా మేడసాని శ్రీలత బరి లో ఉంటుందని, సమిష్టి కృషితో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని పార్టీ కార్యకర్తలు గెలిపించుకోవాలని వారు సూచించారు. అదే విధంగా మండలంలోని మొల్గర గ్రామానికి చెందిన జ్యోతి పద్మా రెడ్డిని సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అరిష్టానం బలపరిచినట్లు తెలిసింది.



## ఆత్మకూరు వాసికి డాక్టరేట్ ప్రధానం




వైస్ ఛాన్సర్ రూప వాసుదేవన్ నుండి డాక్టరేట్ అందుకుంటున్న బాల త్రిపుర సుందరి దేవి

**ఆత్మకూర్ డిసెంబర్ 7, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణానికి చెందిన తెలుగు రిటైర్డ్ ఉపాధ్యాయులు బాబు దేవి దాసు రావు కూతురు శ్రీ బాలా త్రిపుర సుందరి డాక్టరేట్ లభించినట్లుగా వారి కుటుంబ సభ్యులు తెలిపారు. బాలా త్రిపుర సుందరి దేవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా భారతీయ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో శ్రీమతి శిరీష ఇరువురి గైడ్గా పరిశోధనాత్మక వ్యాసం పై డాక్టర్ లభించినట్లుగా తెలిపారు. ఆమె చేసిన పరిశోధనకు యూనివర్సిటీ ఛాన్సర్ భరతులాల్ వైస్ ఛాన్సర్ రూప వాసుదేవన్ ఎంతో తోడ్పాటున అందించారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్లుగా కుటుంబ సభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా ఆత్మకూరు పట్టణానికి చెందిన బాల త్రిపుర సుందరి డాక్టరేట్ లభించడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు.

# ఘనంగా మహాపడిపూజ

- పాల్గొన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



పూజలు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రాజేంద్రనగర్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు మల్లు నర్సింహ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అయ్యప్ప స్వాములు పెద్ద మొత్తంలో పాల్గొ ని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇంటింటి ప్రచారంలో అభ్యర్థులు

**మద్దూరు, డిసెంబర్ 7, ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి మారుగళ్ళ సాయిలు ఇంటింటి ప్రచారాన్ని మరింత వేగంగా కొనసాగిస్తున్నారు. గడపగడప తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ, తమకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.ప్రచార సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మారుగళ్ళ సాయిలు మాట్లాడుతూ,"గ్రామ ప్రజల ఆశీస్సులతో విజయం సాధించిన వెంటనే గ్రామ అభివృద్ధిని నా మొదటి కర్తవ్యంగా తీసుకుంటాను. తాగునీటి సమస్యలు, గ్రామ రహదారుల మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, డ్రైనేజీ పనుల పూర్తి వంటి పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.ప్రచారంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి వార్డులో ప్రజలను కలుసుకుంటూ, వారి సమస్యలు-అవసరాలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ అభ్యర్థి ముందుకు సాగుతున్నారు.



ప్రచారంలో అభ్యర్థి కృష్ణయ్య

# సర్పంచ్ బరిలో ఉన్నత విద్యావంతుడు

## పాపగల్ బరిలో రిటైర్డ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ గుర్రాల కృష్ణయ్య

**నాగర్‌కర్నూల్ డిసెంబర్ 7, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారుతున్నాయి. ఉన్నత స్థాయి విద్యావంతుని సైతం సొంత ఊరికి మీరు చేయాలనే ఉద్దేశంతో సర్పంచ్ ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. అదే బాటలో నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం పాపగల్ గ్రామానికి చెందిన గుర్రాల కృష్ణయ్య సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచారు. రిటైర్డ్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ గా రిటైర్డ్ అయిన గుర్రాల కృష్ణయ్య సొంత గ్రామం పాపగల్. తను పుట్టిన గడ్డకు ఏదైనా మేలు చేయాలని ఉద్దేశంతోనే నేడు తాను సొంత ఊరికి చేరుకొని ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెబుతున్నాడు. గ్రామంలో ఏదైనా సేవ చేయాలన్న అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్న రాజకీయాలను వేదిక చేసుకుని చేస్తేనే దానికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని నమ్మి రాజకీయాల్లోకి అడుగు పెట్టినట్లు చెప్పారు. తనకు ఉన్న ఉన్నత స్థాయి పరిచాలతో సొంత గడ్డ రుణం తీర్చుకొని ఊరికి సేవ చేయడమే కాకుండా ఊరిని అభివృద్ధి బాటలో నడిపేందుకు తన వంతు కృషి చేస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇస్తూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు.

# మాజీ ఎమ్మెల్యే ఆల సమక్షంలో చేరికలు

**భూత్పూర్,డిసెంబర్ 7,ప్రభాతవార్త :** బహుజన సమాజ్‌వాది పార్టీ(బీఎస్పీ)దేవరకద్ర నిఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బసిరెడ్డి సంతోష్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే ఆల బీఆర్ఎస్‌లో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాజ్‌గోపాల్‌రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే ఆల సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బీఎస్పీ నాయకుడు బసిరెడ్డి సంతోష్‌రెడ్డి

# బ్రిడ్జి కుంగింది

(మొదటి పేజీ తరువాయి)

బస్సు కూడా ఇటువైపు ప్రయాణించకుండా నిలిపివేశారు. 1987లో జూరాల కుడి కాలువ నిర్మాణం పూర్త వగా ప్రజలకు రైతులకు గ్రామం పక్కన ఉండ టం అలాగే ఇటిక్యాల మండల కేంద్రం కిలోమీ టర్ దూరం ఉండటంతో ప్రజలకు గ్రామ రైతుల కు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రాకపోకలకు సౌకర్యం కల్పించారు. అప్పటినుండి ఈ బ్రిడ్జిపై రైతులు ట్రాక్టర్లు. ఎడ్లబండ్లు. ఆటోలు. ఒకానొక సమ యంలో లారీలు. రైతులకు చెందిన ధాన్యంతో నిండిన ట్రాక్టర్లు ప్రయాణిజం ప్రయాణం కొనసా గించాయి. ఏళ్ల నాటి బ్రిడ్జి నిర్మాణం కావడం అలాగే బ్రిడ్జ్ కింద భాగంలో రాయి సిమెంట్‌తో కూడిన పిల్లర్ నిర్మాణం చేయడంతో కాలువలో నిత్యం ఏటా ఖరీఫ్. రబి సీజన్‌లో కాలువ వెం ట కింది భాగానికి నీటి విడుదల ఉండటంతో మునగాల గ్రామం వైపు ఉన్న రాతి పిల్లర్ కుంగి పోగా దానివలన బ్రిడ్జి రేలింగు బ్రిడ్జిపై వేసిన సిసి బెడ్డు కూడా కుంగిపోయింది. దీంతో ఇటిక్యా ల వైపు కాలువ పై భాగంలో ఉన్న పంట పొలా లకు వెళ్లాలంటే రైతులు మునగాల స్టేజి నుండి ఇటిక్యాల నక్కలపల్లి గ్రామ రహదారి వెంట చు ట్టూ తిరిగి ప్రయాణించాల్సి న పరిస్థితి రైతులకు ఇటు ప్రయాణికులకు ఏర్పడింది. కుంగిపోయిన బ్రిడ్జిని పూర్తిగా తొలగించి జూరాల కుడికాలువ పై కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపడితేనే మునగాల ప్రజలకు ఇటిక్యాల. కొత్త దేవరపల్లి వైపు ఉన్న పంట పొలాలు. అలాగే సమీపంలో ఉన్న గురు కుల పాఠశాల పక్కన ఉన్న పంట పొలాలకు రైతులు సులువుగా ప్రయాణించాల్సి న అవకాశం ఉంటుంది.ప్రస్తుతం బ్రిడ్జి కుంగిపోవడంతో అటు ఇటు ఎవరు వెళ్లకుండా ముళ్ళకంచెలు జూరాల అధికారులు. గ్రామస్తులు కలిసి ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం.ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు. జూ రాలకాలువ ఉన్నతాధికారులు స్పందించి మునగా ల గ్రామసమీపంలో జూరాల కుడికాలువపై కుం గిపోయిన బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రజలకు రాకపోకలు కల్పించాలని మునగాల. కొత్త దేవరపల్లి. ఇటిక్యా ల గ్రామ ప్రజలు రైతులు కోరుతున్నారు.

# పల్లెల్లో ప్రచార జోరు..

- 11న తొలి విడత ఎన్నికలు
- వేడెక్కిన పల్లె రాజకీయం
- వలస ఓటర్లకు గాలం



**మహబూబ్‌గర్ బ్యూరో, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** పల్లెల్లో రాజకీయ వేడి మొదలైంది. నువ్వా నేనా అనే విధంగా పోటాపోటీ ప్రచారాలు ఊపందుకున్నాయి. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఈ నెల 11న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో పల్లెల్లో సందడి పెరిగింది. గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ప్రధానంగా కాంగ్రెస్ బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలు బలపరిచిన అభ్యర్థులు పోటీపడుతున్నారు. గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ అనుయాయులతో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థులు తమ విజయం కోసం అభివృద్ధి వాగ్దానాలు చేస్తూనే ఓటర్లు లేవనెత్తిన సమస్యలకు సమాధానం చెప్తున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు కష్టమని, బంధుత్వాలు, కులాలు, వార్డుల వారీగా ఓట్లను లెక్కించే పనిలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. వలస వెళ్లిన ఓటర్లను స్వగ్రామానికి రప్పించడానికి ప్రత్యేక ఏజెంట్లను ఏర్పాటు చేస్తున్నారు. రూ.10 లక్షల పైనే.. పంచాయతీ ఎన్నికల ఖర్చు ఏడాదికి ఏడాది పెరుగుతూనే ఉందని చెప్పవచ్చు. ఎన్నికల ఖర్చు అభ్యర్థులకు పెనుభారంగా మారింది. చిన్న గ్రామ పంచాయతీకి కూడా రూ.10 నుంచి 15 లక్షలకు పైగా ఖర్చయ్యే అవకాశం ఉంది. ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీతోపాటు ప్రత్యర్థి పార్టీ వ్యూహాలను ఎదుర్కోవడానికి అభ్యర్థులు లెక్కలు వేస్తున్నారు. పాలక, ప్రతిపక్ష పార్టీలు తమ బలాన్ని పెంచుకోవడానికి కండువాల మార్పిడిని తీవ్రతరం చేశాయి. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో బి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన కీలక నాయకులను కాంగ్రెస్లో చేర్చుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నట్లు చర్చ మొదలైంది. పలువురు కీలక నేతలు కూడా అదే బాటలో ఉన్నట్లు తెలుస్తున్నది. మొత్తానికి కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో మెజార్టీ అభ్యర్థులు తమ పార్టీ వారే గెలవాలని పోటీపడుతుండగా, బి ఆర్ ఎస్ మాత్రం రెండేళ్ల కాంగ్రెస్ పాలన పై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇదిలా ఉండగా ఏకగ్రీవాలు చేయడంలో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థులు ఒక అడుగు ముందున్నట్లు చెప్పవచ్చు.

**వలస ఓటర్లకు గాలం..**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో వలస ఓటర్లకు గాలం వేసే పనిలో ఆయా అభ్యర్థులు పడినట్లు చెప్పవచ్చు. ఏ గ్రామంలో చూసినా సోమారం 10 శాతం మంది హైదరాబాద్ లాంటి పట్టణ ప్రాంతాలకు వలస వెళుతుంటారు. అయితే అభ్యర్థి గెలుపులో వలస ఓటర్లు కీలకంగా మారుతారు. గతంలోనూ చాలా సందర్భాల్లో ఐదు పది ఓట్ల తేడాతో గెలిచిన దాఖలాలు చాలా ఉన్నాయి. ఈ క్రమంలో ప్రతి ఓటు పంచాయతీ ఎన్నికల్లో కీలకంగా మారుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని వలస ఓటర్లను స్వగ్రామానికి రప్పించే ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తుంది. వలస ఓటర్లు గ్రామానికి రావడానికి తిరిగి వెళ్లడానికి అయ్యే ఖర్చు భరించడమే కాకుండా వారికి ఓటుకు కొంత ముట్ట చెప్పేందుకు సైతం అభ్యర్థులు వెనకాడడం లేదని అర్థమవుతున్నది. హైదరాబాద్ లాంటి ప్రాంతాల నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎక్కడికైనా ఏ గ్రామానికి అయినా తీసుకురావడం పెద్దగా ఖర్చుతో కూడిన పని కాదు. దీంతో 5 మంది ఓటర్లకు ఒక కారు, అంతకుమించి ఎక్కువగా ఉంటే మినీ బస్సు ఏర్పాటుచేసి స్వగ్రామానికి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలి
- అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్
- కోడ్గల్‌లో గురుకుల పాఠశాల, ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న మధుసూదన్ నాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జడ్చర్ల, డిసెంబర్7,ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆదేశించారు. జడ్చర్ల మండలంలోని కోడ్గల్‌లో గిరిజన గురుకుల పాఠశాలను మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. అక్కడ వంటగదిని సరుకు నిల్వ ఉంచే గది, భోజనం హాల్‌ను విద్యార్థులు చదువుకొను తరగతి గదులను పరిశీలించారు.. అక్కడే విద్యార్థినీలతో కలిసి ఉదయం అల్పాహారం తీసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలకు అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు తెచ్చుకోవాలని సమయపాలన పాటించాలని సందేహాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా కొడగల్ గ్రామ పరిధిలో వరి కొనుగోలు కేంద్రం తనిఖీ చేశారు. అక్కడ రైతుల ద్వారా సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేస్తూ వారి అకౌంట్ వివరాలు ఎప్పటికప్పుడు ఎంట్రీ చేయాలని వాహనాలను అందుబాటులో ఉంచుకొని రైస్ మిల్లులకు వెంటనే పంపించాలని అక్కడ ఉన్న సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. మెట్టుగడ్డ మహబూబ్నగర్ పట్టణంలో గల బాలసదనం మరియు శిశు గృహాన్ని పరిశీలించారు. బాలసదనంలోని విద్యార్థినిలతో కలిసి కాసేపు వారి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు. శిశు గృహంలో అక్కడ ఉన్న చంటి పిల్లల ఆలనా పాలన చూసుకుంటున్న సిబ్బందితో మాట్లాడారు. పిల్లలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ మొదటి విడత జరుగు ఐదు మండలాలలో మహబూబ్నగర్ మండలం ధర్మాపూర్ గ్రామంలో బూత్ లెవెల్ ఆఫీసర్ ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ పరిశీలించారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగు ప్రతి గ్రామంలో ఓటర్ స్లిప్పుల పంపిణీ సమగ్రంగా బి ఎల్ ఓ వాళ్ల ద్వారా ఓటర్ స్లిప్పుల పంపిణీ సక్రమంగా జరిగే విధంగా చూడాలని ఐదు మండలాల తహసిల్దార్లకు సూచించారు.



ఓటరు స్లిప్పులను అందజేస్తున్న మధుసూదన్ నాయక్



ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న మధుసూదన్ నాయక్

# ఎన్నికల ఖర్చు లెక్క చెప్పాల్సిందే..

## మండల ఎన్నికల ప్రత్యేక అధికారి, డిఆర్డిఏ పీడి నరసింహులు

**చిన్నచింతకుంట, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఖర్చు లెక్క చెప్పాల్సిందేనని మండల ఎన్నికల ప్రత్యేక అధికారి డిఆర్డిఏ పిడి నరసింహులు ఆదేశించారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థి రూ.2.50 లక్షల వరకు ఖర్చు చేసే అవకాశం కల్పించిందన్నారు. ఇలాంటి గ్రామాల్లో వార్డు సభ్యుడు గరిష్టంగా రూ.50 వేలు ఖర్చు చేయవచ్చు. 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు.. వార్డు సభ్యుడిగా బరిలో ఉన్న వారు రూ.30 వేల వరకు ఖర్చు చేసే అవకాశం ఉంటుందన్నారు.గతంలోనూ సర్పంచ్, వార్డు సభ్యుల ఖర్చు గరిష్ట పరిమితి రెండు రకాలుగా ఉండేది. ఐదు వేల జనాభా కంటే ఎక్కువున్న పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థి ఖర్చు పరిమితి రూ.80 వేలు, వార్డు సభ్యుడి పరిమితి రూ.10 వేలు ఉండేదన్నారు. సాధారణ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థికి రూ.40 వేలు, వార్డు సభ్యుడికి రూ.6 వేలు ఉండేది. తాజా నిర్ణయంతో ఈ పరిమితులు మారాయన్నారు.ఎన్నికల ఖర్చు లెక్కలు సమర్పించే విషయంలో నిరక్ష్యంగా వ్యవహరించారదని ఒకవేళ నిరక్ష్యంగా వ్యవహరిస్తే వారు పదవులను, పోటీ చేసే అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియామావాళి ప్రకారం... పోటీ చేసిన వారు ఎన్నిక ముగిసిన 40 రోజుల్లోపు ఖర్చు వివరాలను అధికారులకు సమర్పించాలన్నారు.ఈ గడువులోపు వివరాలను సమర్పించని వారికి రాష్ట్ర ఎన్నికల సంఘం షార్ట్ నోటీసు జారీ చేస్తుందన్నారు. 20 రోజుల్లోగా వివరాలు సమర్పించాలి. లేకుంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటుంది. షార్ట్ నోటీసుకు స్పందించని వారిపై మూడేళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హత వేటు వేస్తుంది.ఎన్నికల ఖర్చు లెక్కలకు సంబంధించి ప్రతి అభ్యర్థి ప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్ ప్రారంభించాలి. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుంచి రోజువారీగా లెక్కలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఎల్లన్న ఎంపీడీవో లక్ష్మీ నరసింహులు ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిఆర్డిఏ పీడి నరసింహులు

# జోరందుకున్న ఎన్నికల ప్రచారం

**దేవరకద్ర, డిసెంబర్ 7 ప్రభాతవార్త:** పుట్టపల్లి సర్పంచ్ అభ్యర్థిగా ద్యాపరి చెన్నకేశవులు నిర్వహిస్తున్న ప్రచారానికి ఓటర్లు అండగా నిలుస్తున్నారు. అడుగు అడుగున ఆయనకు బ్రహ్మరథం పడుతూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇస్తున్నారు. ప్రజాసేవ చేయాలన్న ఉద్దేశంతో సర్పంచ్ గా పోటీ చేయడం జరుగుతుందన్నారు. మీ ఇంటి కొడుకుగా తనను ఆశీర్వదించాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. తన ఎన్నికల గుర్తు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో తనను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను చెన్నకేశవులు అభ్యర్థించారు.

## ధన్వాడలో ఇంటింటా ప్రచారంతో ఎన్నికల వేడి

**ధన్వాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త:** ధన్వాడ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆదివారం భారీ స్థాయిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి శ్రీదేవి గుండు బాలయ్య కు కేటాయించిన ఎన్నికల గుర్తు గుర్తుపై ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఒకటవ వార్డు ఓటర్లను అభ్యర్థించారు.ప్రచార కార్యక్రమంలో పెద్దఎత్తున మహిళలు, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొని జోష్ నింపారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శిస్తూ అభ్యర్థి అభివృద్ధి సంకల్పాలను ప్రజలకు వివరించారు.

## ముదిరాజ్ సంఘం పట్టణ నూతన కమిటీ




**కల్వకుర్తి, డిసెంబర్ 07 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలో ఆదివారం ముదిరాజ్ సంఘం సమావేశం నిర్వహించి పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా బండారి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా కోలూరి శ్రీధర్, ఉపా ధ్యక్షులుగా కుంబం సురేష్, ఉప ప్రధాన కార్యదర్శిగా భీమయ్య, సలహాదారులుగా శ్రీనివాసులు, శేఖర్, వెంకటయ్య, ప్రవీణ్‌తో పాటు మరో ఐదు మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షుడు బండారి శ్రీనివాసులు తెలిపారు. ఈ సంద ర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లా డుతూ మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు చేపట్టిన మేము ముదిరాజ్ కుల సంఘం సంక్షేమం, బలోపేతం కోసం పనిచేస్తామన్నారు. అందరి సలహాలు సూచనలు పాటించి సంఘం గౌరవాన్ని కాపాడతామని తెలిపారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సాధ్యమవుతుందని ఎమ్మెల్యే మేఘా రెడ్డి అన్నారు. నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సిలిండర్ సబ్సిడీ ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుందని వారు అన్నారు. త్వరలోనే ఆసరా పింఛన్లు కూడా రెండువేల పింఛను 4000 ఇవ్వడం జరుగుతుందన్నారు వికలాంగులకు 6000 రూపాయలు త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వబోతుందన్నారు రైతులకు బోనాస్ మద్దతు ధర కల్పించి ఒడ్లు కొనడం జరుగుతుందన్నారు గ్రామాల అభివృద్ధి సాధ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచుల అభ్యర్థులకు భారీ మెజార్టీతో ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలోని మణిగిల్ల తిరుపతిరెడ్డి, కొండ రవీందర్ రెడ్డి, ఐ సత్యారెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపిటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ధన్వాడ డిసెంబర్ 7 ప్రభాతవార్త :** ధన్వాడ మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా దేవరకద్ర నుంచి నారాయణపేటకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. దేవరకద్రకు చెందిన ఎరుకలి వెంకట్రాములపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుమన్నారు. సుమారు 15 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.



రాష్ట్ర స్థాయిలో రాణించిన ఉమ్మడి జిల్లా జట్టు

# రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో మూడో స్థానం

## అభినందించిన మంత్రి శ్రీహరి, కలెక్టర్ సిక్తాపట్నాయక్

**మక్తల్ టౌన్ డిసెంబర్ 7, ప్రభాత వార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఎస్.జీ.ఎఫ్ అండర్ 14 బాలుర క్రికెట్ పోటీలలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన అండర్ 14 బాలుర క్రికెట్ జట్టు మూడో బహుమతి సాధించింది. ఈ సందర్భంగా అండర్ 14 క్రికెట్ జట్టు క్రికెటర్లకు రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింతగా రాణించి ప్రథమ స్థానంలో నిలిచేందుకు ప్రయత్నించాలని వారికి సూచించారు. రాష్ట్ర స్థాయిలో అండర్ 14 క్రికెట్ పోటీల్లో మూడవ స్థానం సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ విద్యార్థులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో జరిగే పోటీలలోనూ చక్కటి ప్రతిభ చాటి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జట్టు ఎంపికలో, రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలవడంలో తన వంతు కృషి చేసిన డివైస్ఓ శెట్టి వెంకటేష్ ను కూడా కలెక్టర్ అభినందించారు.

## దళిత విద్యార్థికి అండగా నిలిచిన హరీష్‌రావు



విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తున్న హరీష్‌రావు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 7,ప్రభాతవార్త :** ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద దళిత విద్యార్థికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అండగా నిలిచారు. కరీంనగర్ చెల్మెడ ఆనంద్‌రావు వైద్య కళాశాలలో శ్రీజ ఎంబీబీఎస్ సీటు సాధించింది. సిద్దిపేట పట్టణానికి చెందిన దళిత నిరుపేద కుటుంబానికి చెందిన పెర్క శ్రీనివాస్ కూతురు శ్రీజ డాక్టర్ కావాలనే ఆశయంతో నీట్‌లో ర్యాంకు సాధించింది. వైద్య విద్య చదివించడానికి శ్రీనివాస్ వద్ద ఆర్థిక స్థోమత లేక పోవడంతో హరీష్‌రావును కలిసి కూతరు వైద్య విద్యకు సహాయం అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మొదటి యేడాదికి చెల్లించాల్సిన కళాశాల ఫీజు రూ.60 వేలతో పాటు వైద్య విద్య పూర్తి చేసే వరకు తానే ఫీజు చెల్లిస్తానని హామీ ఇచ్చారు. మొదటి యేడాదికి చెల్లించాల్సిన ఫీజు రూ.60 వేలు శ్రీజకు అందించారు. వైద్య విద్య కోసం తన కూతురుకు ఆర్థిక సహాయం అందించిన హరీష్‌రావుకు పెర్క శ్రీనివాస్, కూతురు శ్రీజమండలు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామ సుభిక్షానికి మైకోడ్‌లో హోమాలు



**మనూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైకోడ్ గ్రామ సుభిక్షాన్ని కాంక్షిస్తూ ప్రతి మాసం మొదటి ఆదివారం వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో గ్రామంలో యజ్ఞాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.ఇందులో భాగంగా ఆదివారం గ్రామానికి చెందిన న్యూజిలాండ్‌లో నివాళసం ఉంటున్న ఎన్ఆర్ఐ ధనలక్ష్మి, రాజారాం దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయానికిచేరుకున్నభక్తులకు తీర్ధ ప్రసాదాలు అందచేశారు. పూజాకార్యక్రమాలకుగ్రామస్థులతోపాటపరిసర గ్రామాలనుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకునిపూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## పద్మశాలీల ఔన్నత్యం మహా గొప్పది

**రామచంద్రాపురం,డిసెంబరు7,ప్రభాతవార్త:**పద్మశాలికులస్థుల ఔన్నత్యం, అభిమతం మహా గొప్పదని కార్పొరేటర్లు బూరుగడ్డ పుష్పనగేష్, వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి, నాగేందర్, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డిలు అన్నారరు. భెల్ టౌన్‌షిప్‌లోని ఇంటర్నేషనల్ క్లబ్ ప్రాంగణంలో ఆదివారం భెల్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీయుల ఆత్మయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రతి సంవత్సరం పద్మశాలీలు ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడంఆనందంగా ఉందన్నారు. కుల బంధువలును ఏకంచేసేందుకు,కష్టసుఖాలు చర్చించుకునేందుకు సమ్మేళనాలు,వన భోజనాలు దోహద పడతాయని వారు గుర్తు చేశారు. పద్మశాలి సంఘం సభ్యులకొరరు తమ వంతు సేవలు ఎప్పుడు చేస్తూ ఉంటామని, మార్కండేయ ఆలయం,కమ్యూనిటీ భవనం నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు కిషోర్, వవెంకట్‌నారాయణ,గంజిశ్రీనివాస్‌లుమాట్లాడుతూపద్మశాలీలు రాజకీయాల్లో రాణించాల్సిన అవసరం ఉందని, వార్డు సభ్యుని మొదలు శాసన సభ్యుల వరకు పోటీ పడాల్సిన అవసరం ఉందన్నారు. పద్మశాలీలు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులుఅందచేశారు.కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదెల్లిరవీందర్,సంఘం నాయకులు గుండు సత్యనారాయణ, సోందాస్, రవీందర్,నాగభూషణం,రవేష్,వీణానారాయణ,చిరంజీవులు పాల్గొన్నారు.

## పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సమావేశం

గజ్వేల్ టౌన్, డిసెంబరు 7 (ప్రభాతవార్త):తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర నూతన కమిటీ సమావేశంఆదివారం హైద్రాబాద్‌లోనినాగోల్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవసాని వాసుదేవ్ పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అభినందించిశాలువాతో సన్మానించారు. రాష్ట్రప్రధానకార్యదర్శి యాదగిరితో పాటు పలు జిల్లాల ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలు నిర్వహించిన కలెక్టర్



రిజిస్టర్ ను పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్

**మెదక్ టౌన్,నవంబర్7,ప్రభాతవార్త:**గ్రామ పంచాయతీ ఎన్నికల నేపధ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు.మెదక్ మంభోజిపల్లి టోల్ ప్లాజా వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును, ఎఫ్.ఎస్.టీ బృందాలు చేపడుతున్న తనిఖీలను గమనించి, పలు సూచనలు చేశారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే అవకాశం ఉన్నందున గట్టి నిఘా కొనసాగిస్తూ, పకడ్బందీగా సోదాలు జరపాలని అన్నారు. ఇప్పటివరకు సోదాలలో పట్టుబడిన లిక్కర్ నిల్వల గురించి వివరాలను అడిగి తెలుసుకుని, రిజిస్టర్లు పరిశీలించారు. ఎన్నికల నిబంధనలు, ఎంసీసీ అమలు, వాహనాల పర్యవేక్షణ, అనుమానాస్పద రవాణా నివారణపై అధికారులు సక్రమంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారో లేదో పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, వాహన పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని రిజిస్టర్లను మెయింటైన్ చేస్తూ అత్యంత పారదర్శకంగా సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తొలిరోజు 11 మంది ఉపసంహరణ..

**శివ్వంపేట, డిసెంబర్ 7 ప్రభాతవార్త :** శివ్వంపేట మండలంలో 3వ విడుత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆదివారం తొలిరోజు 11 మంది అభ్యర్థులు వారు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారని మండల ఎన్నికల అధికారులు తెలిపారు. వారిలో ఐదు మంది సర్పంచ్ అభ్యర్థులు, ఆరు మంది వార్డుసభ్యులు వారి నామినేషన్లను విరమించుకున్నారని అధికారులు తెలిపారు.

# ఓటు చోరీ ఆరోపణలపై అవగాహన



ఓటు చోరీ విషయంలో సంతకాలు సేకరిస్తున్న తూంకుంట ఆంక్షరెడ్డి

### ప్రజ్ఞాపూర్‌లో సంతకాల సేకరణ
### పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి

**గజ్వేల్, డిసెంబరు 7 (ప్రభాతవార్త):**దేశ వ్యాప్తంగా రాహుల్‌గాంధీ ఉద్ఘాటించిన ఓటు చోరీ ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి ప్రజ్ఞాపూర్‌లోని 3వ వార్డులో ఆదివారం స్థానిక విఎస్ఆర్ చైర్మన్ ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొనమైన కన్నాయాదవ్‌లతో కలిసి ఇంటింటికి ఓటు చోరీపై అవగాహన కల్పించి సంతకాలు సేకరించారు. ప్రజ్ఞాపూర్‌లోని బస్టాండ్, మార్కెట్ పరిసరాలలో ఉన్న ప్రజలకు ఓటు చోరీ గురించి వివరించారు. ఎన్నికల ప్రక్రియ పట్ల ప్రజలకు నమ్మకం కలిగి వుండడం అత్యంత అవసరమని, ఇటీవల రాహుల్‌గాంధీ ప్రస్తావించిన ఆరోపణలు దేశవ్యాప్తంగా ఆందోళనకు కారణమ వుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం బలంగా ఉండాలంటే ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా పనిచేయాలన్నారు.

ఈ అంశంపై సాధారణ ఓటరు వరకు సమాచారాన్ని చేరవేయడం, వారి అభిప్రాయాలను సేకరించడం మా బాధ్యత అన్నారు. కార్యకర్తలు, ప్రజలు ఓటు చోరీ సంతకాల సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరచాలన్నారు. సేకరించిన సంతకాలను సమగ్ర నివేదిక రూపంలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి పంపించడం జరుగుతుందన్నారు. గజ్వేల్‌లో నిర్వహించినఓటు చోరీ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మాజీ అధ్యక్షుడు సమీర్, ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు శివులు, మన్నె అరుణ్‌కుమార్, జకీర్, శ్రావణ్‌కుమార్, పెర్క నాగరాజు, గాడిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జగత్ జననికి జన నీరాజనం..



భక్తులకు దర్శనం ఇస్తున్న వనదుర్గమాత

**పాపన్నపేట, డిసెంబర్7,ప్రభాతవార్త:**భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారు తల్లిగా విరాజిల్లుతున్న జగత్ జననికి సన్నిధి జననిరాజనం గా మారింది. ఆదివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయ ల వనదుర్గా మాత నుదర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల కు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిఅమ్మవారినిదర్శించుకునిప్రత్యేక పూజలు, అర్చనలు,నిర్వహించి. తమతమమొక్కులుచెల్లించుకున్నారు. ముందుగామంజీరా మదుగులోపుణ్యస్నానాలు ఆచరించిఅ మ్మవారినిదర్శించు కునేందుకు క్యూలైన్లలో వేచిచూడాల్సిన పరిస్థితినెలకొంది.భక్తులుపెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ అధికారులు భక్తులకు ఇబ్బందులు ఎదురవ్వకుండా ఏర్పాట్లుచేశారు.ఏడుపాయలలోఎలాంటిఅవాంఛనీయసంఘటనలు జరుగకుండా పాపన్న పేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



అక్రమ మద్యంను స్వాధీనం చేసుకు న్న స్పెషల్ టీం సిబ్బంది

**పెద్దశంకరంపేట,డిసెంబర్7, ప్రభాతవార్త:**అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్పెషల్ పార్టీ సిబ్బంది పట్టుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం పెద్దశంకరంపేట నుండి టాటా ఏస్(ఏపీ 23 వై 9292) వాహనంలో 5 కాటన్ల మద్యాన్ని ప్రత్యేక సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యయ పరిశీలకులు జుల్ఫీ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలలో నిభంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికలు జరిగే అన్నిగ్రామాలలో స్పెషల్ టీంతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దన్నారు. కార్యక్రమంలోఎంపీడీఓషాకీర్అలీ,ఏఎన్ఐ.చంద్రమోహన్,చంద్రన్న తదితరులున్నారు.

## అక్షరపాఠశాలకుజిల్లాస్థాయి గుర్తింపు

**రామాయంపేట, డిసెంబర్ 7, ప్రభాతవార్త ః** ఈనెల 4 5 తేదీలలో మెదక్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలలో భాగంగా రామాయంపేట పట్టణానికి చెందిన అక్షర స్కూల్ విద్యార్థులుచక్కటిప్రదర్శనలతోప్రతిభనుకనబరిచారు.(సేంద్రియ వ్యవసాయంసుస్థిర వ్యవసాయం) లో భాగంగా రసాయనాలను వాడకుండా సహజ పద్ధతులతో వ్యవసాయాన్ని ఎలా చేయవచ్చో తెలిపే ప్రదర్శనలను వినూత్న రీతిలో తయారు చేసి జిల్లా స్థాయిలో మొదటి బహుమతిని జిల్లా విద్యాధికారి చేతులమీదుగా హుమతిని అందుకున్నారు...దీనిపట్ల పాఠశాల కరస్పాండెంట్ లీ.శ్రీకాంత్ రెడ్డి,ప్రిన్సిపాల్వి.సురేష్‌రెడ్డిడైరెక్టర్లుకరుణాకర్ రావు శ్రీనివాస్‌రెడ్డి,మోహన్‌రెడ్డి, లక్ష్మణ్ యాదవ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.



కవిత రాంమోహన్‌రెడ్డిలను సన్మానిస్తున్న భాగ్య బిక్షపతి

## ఏకగ్రీవ సర్పంచ్‌కు మాజీ సర్పంచ్ సన్మానం

**మర్కుక్, డిసెంబరు 7 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కెసిఆర్ దత్తత గ్రామం ఎర్రవల్లి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కవిత రాంమోహన్‌రెడ్డిని గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాగ్య బిక్షపతిలు శాలువాతో సత్కరించి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామఅభివృద్ధిలో భాగస్వాములై మంచి పేరుప్రఖ్యాతలు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా ఆదర్శ గ్రామమే లక్ష్యంగా పనిచేయాలని, మీకు అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీకి పూర్వ వైభవం తీసుకువద్దాం



**గజ్వేల్, డిసెంబరు 7 (ప్రభాతవార్త):**సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. ఆదివారం గజ్వేల్‌పట్టణంలోని ఓప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అభివృద్ధి నిరంతర ప్రక్రియ కాగా, సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని రెండేళ్ల పాలన పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పేదలు ఒషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు తదితర వాటి కోసం ఎదిరిచూశారని, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు, రూ.2 లక్షల పంట రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఉచితవిద్యుత్, తదితర పథకాలను అమలుచేసినట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై చైతన్యం చేయడం ద్వారా వారు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తారన్నారు. గుర్తింపునిస్తుందన్నారు. రాష్ట్రంలోనే సిద్దిపేట జిల్లా రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉండగా ఇప్పటికే పలు స్థానాల్లో కాంగ్రెస్ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం కావడం సంతోషంగా ఉందన్నారు.

### ఏకగ్రీవ సర్పంచులకు సన్మానం

కాంగ్రెస్‌పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థులు గజ్వేల్ నియోజకవర్గంలో పలు గ్రామాలకు చెందిన వారు ఏకగ్రీవం కావడంతో వారిని జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అభినందించి శాలువాతో సన్మానించారు.ఏకగ్రీవమైన వారిలో జగదేవ్‌పూర్ మండలం నిర్మల్‌నగర్ సర్పంచ్ కత్తి పద్మారావు, కొండాపూర్ సర్పంచ్ సుప్పరి పుష్ప, పలుగుగడ్డ సర్పంచ్ కనకయ్య, వర్గల్ మండలం తునికిమక్త సర్పంచ్ స్వామి, కుకునూర్‌పల్లి మండలం పిటి వెంకటాపూర్ సర్పంచ్ భాస్కర్‌లను మంనరతి శాలువాతో సత్కరించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూంకుంట ఆంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ఏఎంసి చైర్మన్లు వంటేరు నరేందర్‌రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, సీనియర్ నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కాలుష్య నియంత్రణ మండలి వైఖరిపై ఆగ్రహం

### :12న ధర్నాకు సన్నద్ధం

**గుమ్మడిదల డిసెంబర్ 5 ప్రభాతవార్త :**గుమ్మడిదల మండలం, దోమడుగు గ్రామంలోని నల్లకుంట చెరువు కాలుష్యంపై కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ (కెవిపిసి) ఆధ్వర్యంలో గ్రామస్థులు పోరాటాన్ని ఉద్ధృతం చేశారు.దోమడుగు గ్రామ ప్రజలు తమ ఖీమెమోరాండం ఖీను ముఖ్యమంత్రి గ ప్రజాభవన్‌లో శుక్రవారం రోజున దోమడుగు గ్రామస్తులు సమర్పించారు. సందర్భంగావారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యాలయంలోని ఇన్‌ఛార్జి అధికారి చిన్నరెడ్డి, ఈ మెమోరాండంను స్వీకరించి, సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, తదుపరి చర్యల కోసం దానిని తక్షణమే కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ ఎండార్స్ చేసి (పంపించి) ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లిన వెంటనే, దోమడుగు గ్రామ రైతులు ప్రధాన కార్యాలయం, సనత్‌నగర్ వద్దకు వెళ్లి ఉన్నతాధికారులను కలిశారు. అక్కడి ఉన్నతాధికారి కె. ప్రసన్నరాణి , ఈ సమస్యను తదుపరి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ బోర్డు మీటింగ్‌లో చేర్చుతామని రొటీన్ సమాధానం ఇచ్చారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.గత నాలుగు నెలలుగా సమస్య పరిష్కారం కాకుండా తీవ్ర నిరక్ష ్యం ప్రదర్శిస్తున్న అధికారులు, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఆదేశాలు వెళ్లినప్పటికీ, అదే ఉదాసీన వైఖరిని కొనసాగించడంపై గ్రామస్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు."మా పోరాటం ఆగదు! శాశ్వత పరిష్కారం అయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుంది." అధికారుల నిరక్ష ్య వైఖరిని, నాలుగు నెలలుగా కాలుష్యానికి కారణాన్ని తేల్చడంలో వారి వైఫల్యాన్ని ఖండిస్తూ, దోమడుగు గ్రామ రైతులు తక్షణమే ధర్నాకు పిలుపునిచ్చారు.ధర్నా డిసెంబర్ 12 నాడు నిర్వహణకు ఉద్యమకారులు వెంటనే ధర్నా నోటీసును కాలుష్య నియంత్రణ మండలి ప్రధాన కార్యాలయంలో సమర్పించి, సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ పోరాటాన్ని ఆపబోమని స్పష్టం చేశారు.దోమడుగు ప్రజలు ఎదుర్కొంటున్న జీవన మరణ సమస్యపై ప్రభుత్వం, తక్షణమే స్పందించి, హెటెరో డ్రగ్స్ యూనిట్1 ను మూసివేయాలని, గ్రామంలో మానవ వైద్యశాల, పశువైద్యశాల లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, జయమ్మ, మంగయ్య కన్వీనర్లు, కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ, దోమడుగు గ్రామం కమిటీ బాల్ రెడీ, మంగయ్య, ఆనంద రెడ్డి, మహిపాల్ రెడ్డి, మోహన రెడ్డి,జయమ్మ,అఖిల, అనసూయ, సులోచన, లావణ్య,మమతా వై. అశోక్ కుమార్, చైర్మన్, టి పి జె ఏ సి సంగారెడ్డి జిల్లా, నాయకులు ఆర్. లక్ష్మి, మానస, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జోగిరెడ్డికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



జోగిరెడ్డి పార్థీవ దేహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

**చౌటకూరు, డిసెంబరరు 7, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు మాజీ సర్పంచ్ పుల్లారెడ్డి జోగిరెడ్డి భౌతిక కాయానికి మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆదివారం నివాళులు అర్పించారు. గుండెపోటులో హైద్రాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేరి చికిత్స అందుకుంటున్న మాజీ సర్పంచ్ కానరాని లోకాలకు చేరిపోయిన విషయం పాఠకులకు విధితమే. జోగిరెడ్డికి ఆదివారం చౌటకూరులో కుటుంబ సభ్యులు, బంధువులు, నాయకులు, సన్నిహితులు కన్నీటి వీడ్కోలు పలికారు. అంతక్రియల్లో ఎంపిపి మాజీ అధ్యఓఉలు భూంరెడ్డి సుభాష్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, పార్కల రాంరెడ్డి, శివకుమార్, పల్నాటి ప్రభులింగం గౌడ్, తలారి దేవయ్య తదితరులు పాల్గొని జోగిరెడ్డికి కన్నీటి వీడ్కోలు పలికి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ప్రకటించారు.

## పంచాయితీ బరిలో పాత ప్రత్యర్థులే

-ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయిన పోటీలో మహిళలు

**సిర్గాపూర్, డిసెంబరు7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జమ్లా తండా పంచాయితీ ఎన్నికల్లో 2019లె పోటీ చేసిన ప్రత్యర్థులే ఈ మారు సైతం పోటీ పడుతున్నారు. గత పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మద్దతుదారుగా దివ్యభారతి సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుదారు విస్లావత్ పార్వతీపై గెలుపొంది గత ఏడాది కాంగ్రెస్ పార్టీలో చేరారు. జమ్లా తండా పంచాయితీ ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయినాపంచాయితీలో రెండవ వారు సైతం మహిళలే పోటీ చేయడం గమనార్హం.

## విత్‌డ్రా ఛాన్స్ ఫలిస్తుందా..

**సిర్గాపూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రెండు గిరిజన తండా పంచాయితీలు మొదట ఏకగ్రీవం అనుకున్నా నామినేషన్ల ఉపసంహరణ వరకు ఆగి చూడాల్సిన అవసరం ఏర్పడింది. మండలంలోని సర్పంచ్ తండా, గైరాన్ తండా (ఎస్) పంచాయితీలకశ్రీ 3 రోజుల క్రితం గ్రామస్థులంతా సమావేశం అయి సర్పంచ్, వార్డు సభ్యులను ఏకగ్రీవం చేసుకోవాలని తీర్మానించుకున్న విషయం పాఠకులకు విధితమే. ఆయా తండాల్లో అంతర్గత పోరుతో చివరి క్షణంలో ఇరువురు అభ్యరఽ్థులు సర్పంచ్ స్థానాలకు నామినేషన్లు వేశారు. నామినేషన్ల ఉపసంహరణ ఈనెల9వతారీఖున ఉండటంతో ఒక నామినేషన్‌ను ఉపసంహరించుకునేలా తండా వాసులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ఏకగ్రీవ సర్పంచ్‌ను సన్మానించిన ఎమ్మెల్యే

**సిర్గాపూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గైరాన్ తండా సర్పంచ్‌గా వడితే మోహన్‌తో పాటు 6గురు వార్డు సభ్యులు ఏకగ్రీవం కావడంతో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామానికి రోడ్డు నిర్మించాలని, వాగుపై వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి చేశారు. తండా వాసుల సమస్యల పరిష్కారానికి దశల వారిగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామి చేశారు.

## పోచపూర్ పంచాయితీ కార్యదర్శి మృతి

**సిర్గాపూర్, డిసెంబరు 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పోచాపూర్ పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ మృతి చెందారు. పంచాయితీ కార్యదర్శి రాజశేఖర్ గత కొంత కాలంగా జాండీస్ వ్యాధితో అవస్థలు పడుతూ వస్తూ ఆసుపత్రిలో చికిత్సలు అందుకుంటూ ఆదివారం కానరాని లోకాలకు చేరిపోయాడు. పంచాయితీ కార్యదర్శి మృతి చెందినట్లు తెలుసుకున్న ఎంపిడిఓ శారద, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు సంతాపం ప్రకటించారు. సోమవారం రాజశేఖర్ స్వగ్రామమైన ధనసిరిలో అంతక్రియలు జరుపనున్నట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మండల నాయకుడు మల్లేష్ గౌడ్

**గుమ్మడిదల డిసెంబర్ 6 ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల బీఆర్ఎస్ పార్టీ ఉప అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పార్టీ లో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని గ్రహించి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అందరూ ఒకే గోడుగు కిందికి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ, కొత్తపల్లిమాజీతాజాఉపసర్పంచ్‌విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### సర్పంచ్ అభ్యర్థుల జాబితా ప్రకటించిన మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు

**గుమ్మడిదల డిసెంబర్5 ప్రభాతవార్త** గుమ్మడిదల మండలంలోని వివిధ గ్రామాల కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ అభ్యర్థులను మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగరావు అధికారికంగా ప్రకటించారు. గ్రామాల అభివృద్ధికి కట్టుబడి, ప్రజలకు సేవ చేయడానికి తగిన అర్హతలు కలిగిన నాయకులను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు.ప్రకటించిన సర్పంచ్ అభ్యర్థుల జాబితా ఇలా ఉంది:కొత్తపల్లి: కొక్కొండ రజితనాగిరెడ్డిగూడెం: గడ్డం కీర్తననల్లవల్లి: పులిమామిడి రాధికమంబాపూర్: కొత్తకొండ భాస్కర్అనంతరం: మల్లగళ్ళ లావణ్యకానుకుంట: ఇప్ప పెంటా రెడ్డిరామ్ రెడ్డి బావి: సామల మహిపాల్ రెడ్డివీరారెడ్డి పల్లి: తీగలలలితఈ సందర్భంగా పుట్ట నర్సింగరావు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధిస్తుందని, గ్రామాల అభివృద్ధి పథకాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు.ప్రజలఆశీస్సులు,మద్దతుతమ అభ్యర్థులకు లభిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

### మంత్రిని కలిసిన న్యాయవాది అశోక్‌రెడ్డి



**గజ్వేల్,డిసెంబరు7 పభాతవార్త):** సిద్దిపేటజిల్లాఇంచార్జ్‌మంత్రివివేక్ వెంకటస్వామిని గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సారథ్యంలో తమ గ్రామం పిడిచెడ్ నుండి సర్పంచ్ అభ్యర్థిగా భరిలో ఉన్నట్లు మంత్రికి తెలిపినట్లు పేర్కొన్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, మల్లేశం తదితరులు ఉన్నారు.

### స్మైల్ వాకింగ్ టీం ఆర్థిక సాయం

**గజ్వేల్, డిసెంబరు 7 (ప్రభాతవార్త):**ప్రజ్ఞాపూర్‌కు చెందిన నర్సి అశోక్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబాన్ని ప్రజ్ఞాపూర్ స్మైల్ వాకింగ్ టీం ఆదివారం పరామర్శించి రూ.12వేల ఆర్థిక సహాయం అందించారు. అశోక్ అకస్మిక మరణంతో కుటుంబం తీవ్ర విషాధంలో ఉన్నది. ఆయనకు ముగ్గురు ఆడపిల్లలు ఉండడంతో కుటుంబానికి మరింత ఆర్థిక భారం పెంచింది. ఈ విషయం తెలుసుకున్న స్మైల్ వాకింగ్ టీం సభ్యులు కుటుంబాన్ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని, మీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వాకింగ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా..

..కాంగ్రెస్ పార్టీలోకి బారీగా చేరికలు

నారాయణఖేడ్, డిసెంబర్ 7 ప్రభాతవార్త ః నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుక్మిణి మద్దతుగా లింగాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బక్కప్ప పటేల్, హన్మంతు, పండరి,బస్వరాజ్, జ్ఞానేశ్వర్, లింగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.